మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 123 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు బీఎస్పీ వ్యతిరేకవం

**- సుప్రీం తీర్పుతో మేం ఏకీభవించం - మయావతి సంచలన ప్రకటన**

**లఖ్‌నవూ (ప్రజా మంటలు):** ఎస్సీ వర్గీకరణపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో తమ పార్టీ ఏకీభవించడం లేదని బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి అన్నారు. ఆదివారం ఆమె లఖ్‌నవూలో మీడియాతో మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీలు)కు చెందిన వ్యక్తుల రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు అనుమతించడాన్ని తమ పార్టీ ఏమాత్రం అంగీకరించబోదన్నారు. అఘాయిత్యాలను ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఒక సమూహంగానే ఎదుర్కొన్నారని, ఈ వర్గమంతా సమానంగా ఉన్నందున ఉప వర్గీకరణ చేయడం సరికాదని మాయావతి అభిప్రాయపడ్డారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం చారిత్రక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం (ాబీజూతీవఎవ అనీబీతీబి) స్పష్టం చేసింది. ఈ అంశంపై 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును పక్కనబెట్టిన విస్తృత ధర్మాసనం.. గురువారం 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సారథ్యంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఈ చారిత్రక తీర్పును ఇచ్చింది.

# రేషన్, సంక్షేమానికి వేర్వేరు గుర్తింపు కార్డులు!!



- తెలంగాణ సర్కారు సబ్ కమిటీ ఏర్పాటు
- త్వరలో కొత్త రేషన్ కార్డుల మంజూరికి కసరత్తు
- అర్హత గల ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చేలా నిర్ణయం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి
- ప్రతి మూణ్నెళ్లకూ ప్రజావాణిపై ప్రణాళిక శాఖ సమీక్ష

**హైదరాబాద్, (ప్రజా మంటలు):** రేషన్ తీసుకునేందుకు, సంక్షేమ పథకాలు పొందేందుకు వేరువేరుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ విషయంలో త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ధరణికి సంబంధించిన ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో.. రేషన్ కార్డులకు సంబంధించి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. త్వరలోనే సమగ్రంగా చర్చించి కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నట్టు సమాచారం. కొత్త పెన్షన్లు సైతం అత్యంత త్వరలోనే అందించేందుకు తీవ్రంగా ప్రణాళికలు రూపొందించినట్టు తెలుస్తోంది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రజావాణి పనితీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విధానాల్లో ఏవైనా మార్పులు చేయాలని ప్రజావాణి అధికారులు భావిస్తే వాటిని రాతపూర్వకంగా ప్రభుత్వానికి నివేదించాలని తెలిపారు. ఇందులో సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. ప్రజావాణికి వస్తున్న ఫిర్యాదులు, అవి పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, వివిధ ప్రభుత్వ శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం సందర్భంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు స్పందిస్తున్న తీరును అధికారులను విచారించారు. ఫిర్యాదు గారు

మిగతా 2లో..

## సాగర్‌కు భారీ వరద

**- నేడు తెరుచుకోనున్న గేట్లు**

**నల్గొండ (ప్రజా మంటలు):** నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. సోమ వారం ఉదయం రేడియల్ క్రస్ట్‌గేట్లను ఎత్తి అధి కారులు దిగువకు నీటిని విడుదల చేయ నున్నారు.సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ఆదివారం సాయంత్రానికి 576.10 అడుగులకు చేరింది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.5 టీఎంసీలకు గానూ.. 271.90 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్ జలాశయానికి 3లక్షల 22 వేల క్యూసెక్కుల వరద వస్తోంది. 37,873 క్యూసెక్కులు ఔట్ ఫ్లోగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి భారీగా వరద నీరు రావడంతో నీటిమట్టం గంట గంటకూ పెరుగుతోంది.

# తెలంగాణపై ఎందుకింత నిర్లక్ష్యం?

**- ఆరు కి.మీ ఫ్లైఓవర్‌కు ఆరు సంవత్సరాలు పడుతుందా!**
**- సిగ్గు సిగ్గు: మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**హైదరాబాద్, (ప్రజా మంటలు):** ఉప్పల్– నారపల్లి మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ పనులను ఆదివారం సాయంత్రం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, అధికారులతో కలిసి పరిశీలించారు. 2018లో ప్రారంభమైన ఎలివేటెడ్ కారిడార్ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని, నిర్మాణ పనుల వల్ల రహదారి గుంతల మయంగా మారి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ అధికారుల తీరుపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆరేళ్లలో 6 కిలోమీటర్ల పై వంతెన పూర్తి చేయలేదంటే సిగ్గు చేటని వ్యాఖ్యానించారు. నారపల్లి నుంచి ఉప్పల్ వరకు రహదారి నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో చెప్పాలని అధికారులను ఆదేశించారు."కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



నడిచేది ప్రజలు కట్టే పన్నుతో. వంతెన నిర్మాణంలో ఆర్అండ్‌బీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఈ చర్చలో పాల్గొనేందుకు మీరు అర్హులు కారు. త్వరిత గతిన నిర్మాణ పనులు పూర్తి చేయడానికి మీ దగ్గర ఉన్న ప్రణాళిక ఏంటి? గుత్తేదారుపై పూర్తి నెపం నెట్టడం కాదు.. మీరు చేయాల్సిన పనిని

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు

**- 18 మంది మృతి.. - టెల్‌అవీవ్ శివార్లలో కత్తిపోట్ల కలకలం!**
**- వాణిజ్య నౌకలపై మళ్లీ దాడులు ప్రారంభించిన హూతీలు!**

**గాజా( (ప్రజా మంటలు):** హమాస్, హెజ్‌బొల్లాల కీలక నేతల హత్యలతో ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా దాడులు జరిగే ప్రమాదం పొంచి ఉండటంతో.. పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్రంగా మారాయి. ఈ పరిణామాల నడుమ గాజాపై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. ఆదివారం తెల్లవారుజామున జరిపిన దాడుల్లో 18 మంది మృతి చెందారు. మరోవైపు.. టెల్‌అవీవ్ శివార్లలో ఓ పాలస్తీనా మిలిటెంట్ కత్తితో జరిపిన దాడుల్లో ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఇజ్రాయెల్ దాడిలో అల్–అక్సా ఆస్పత్రి ప్రాంగణంలో టెంట్ క్యాంప్‌లో తలదాచుకుంటున్న నలుగురు మృతి చెందినట్లు గాజా ఆరోగ్య విభాగం తెలిపింది. తాము ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకున్నట్లు టెల్‌అవీవ్ సైన్యం తెలిపింది. ఘటనాస్థలంలో రెండో పేలుడు కూడా సంభవించిందని, దానర్థం అక్కడ ఆయుధాలు నిల్వ ఉన్నట్లని పేర్కొంది. ఉత్తర గాజాలో ముగ్గురు చిన్నారులు సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. దేర్ అల్ బలాహ్‌లో ముగ్గురు, గాజా సిటీలో ఓ వాహనంపై జరిపిన దాడిలో మరో ముగ్గురు మృతి చెందారు. శనివారం ఇదే ప్రాంతంలోని ఓ శిబిరంపై జరిగిన దాడిలో 16 మంది మరణించారు. ఇటీవల లెబనాన్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడిలో హెజ్‌బొల్లా సీనియర్ సైనిక కమాండర్ ఫాద్ షుక్ర్ మృతి చెందారు. మరోవైపు.. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో హమాస్ పొలిటికల్ చీఫ్ ఇస్మాయిల్ హనియా హత్యకు గురయ్యారు. ఈ వరుస పరిణామాలతో యుద్ధ విస్తరణ భయాలు మరింతగా పెరిగాయి. హెజ్‌బొల్లా గ్రూపు ఇజ్రాయెల్‌లోని పౌర ఆవాసాలపై దాడులు చేసే అవకాశముందని ఇరాన్ ఇప్పటికే వెల్లడించింది. దీంతో ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. పశ్చిమాసియాకు అమెరికా తన యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లను పంపిస్తోంది.

## పొలిట్రిక్

అమ్మ బయిలెళ్ళింది
ఆషాఢంలో బోనాలు ,
ఆధ్యాత్మిక నీరాజనం
'భక్తి'లో నగర వాసులు !

వానగీన జాంతానహి
'ఆశీస్సు'లే ముఖ్యం ,
అలంకరిద్దాం రండోయ్
కలిసి వేడుక సఖ్యం !.

– న్యాలకంటి నారాయణ
9346200066




## బంగ్లాదేశ్‌లో చెలరేగిన అల్లర్లు

**- 72 మంది మృతి - దేశవ్యాప్తంగా కర్ఫ్యూ**

**ఢాకా (ప్రజామంటలు):** రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమాలతో పొరుగు దేశం బంగ్లాదేశ్ మరోసారి భగ్గుమంది. దేశ వ్యాప్తంగా హింసాత్మక ఘటనలతో వణికిపోయింది. అధికార పార్టీ మద్దతుదారులు, ఆందోళనకారులకు మధ్య ఆదివారం చోటుచేసుకున్న ఘర్షణల్లో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 14 మంది భద్రతా సిబ్బంది ఉండగా.. సిరాజ్‌గంజ్‌లోని ఓ పోలీస్ స్టేషన్‌పై జరిపిన దాడిలోనే 13 మంది పోలీసులు మృతిచెందారు. వందలాది

## ప్రజా నాడి




# నేడు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ ఆగస్ట్ 04 (ప్రజామంటలు):** ఈ నెల 5న స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమన్ని జిల్లాలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తారీఖు వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపునకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి సంబంధించి రోజూ వారీ ప్రణాళిక
ఆగస్టు 05 – స్వచ్ఛదనం – పచ్చదనం ప్రారంభం

1. స్థానిక నాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, వార్డు కమిటీ సమావేశం నిర్వహించి, ర్యాలీ చేపట్టాలి.
2. అన్ని గృహాల నుంచి తడి చెత్త – పొడి చెత్త వ్యర్థాలను సేకరించి, కంపోస్ట్ ను ఉత్పత్తి చేయాలి.
3. పాఠశాలల్లో పారిశుధ్యం, తోటల పెంపకం, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రసంగం, వ్యాస రచన పోటీల నిర్వహణ.
4. వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం.
5. అన్ని ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్ లను శుభ్రపరచడం.
6. అన్ని పారిశుద్ధ్య వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలను అమర్చడం, పట్టణ స్థానిక సంస్థల్లో స్వచ్ఛ్ ఆటోల హేతుబద్ధీకరణ చేయడం.
7. ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించేందుకు వాల్ పెయింటింగ్ లు వేయటం.
8. అటవీ ప్రాంతాల పరిశుభ్రతకు ప్రజలచే శ్రమదానం చేపట్టాలి.
9. గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించి, పదిహేను రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలి.

ఆగస్టు 06 – తాగునీరు/ వర్షపు నీటి సంరక్షణ
1. అన్ని తాగునీటి వనరులను శుభ్రం చేయాలి.
2. ప్రతిరోజూ క్లోరినేషన్ చేయాలి.
3. వర్షపు నీరు నిల్వ లేని భవనాల నిర్మాణాలను గుర్తించాలి.
4. నీటి వనరులను సందర్శించి, వాటి పునరుజ్జీవనానికి కృషి చేయాలి.

ఆగస్టు 07 – కాలువలు/నీరు నిలిచిన ప్రాంతాలు/గుంతలు పూడ్చుటపై చర్యలు చేపట్టాలి

1. అన్ని తుఫాను(వరద) నీటి కాలువలను నిర్మూలన చేయాలి.
2. లోతట్టు ప్రాంతాల్లో మట్టి కాలువలను తవ్వి నీటిని నిలుపుదల చేయటం.
3. ఎక్కడికక్కడ నిలిచిన నీటిని బయటకు పంపాలి.
4. వెట్ మిక్స్ తో గుంతలను పూడ్చడం, రోలింగ్ చేయడం ద్వారా రహదారిని నిర్మించటం.
5. ప్రభుత్వ సంస్థలు/ప్రజా స్థలాలను శుభ్రపరచడం.

ఆగస్టు 08 – ఆరోగ్యం/వీధి కుక్కల బెడదపై దృష్టి సారించాలి
1. డెంగ్యూ/మలేరియాపై స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆశాలతో పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలి.
2. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్ని పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో విష జ్వరాల సర్వేను చేపట్టాలి.
3. పంచాయతీలలో ఫాగింగ్ చర్యలు ప్రతి రోజూ చేపట్టాలి.
4. దోమల వృద్ధి నిరోధించడానికి ఆయిల్ బాల్స్ ను నిల్వ ఉన్న నీటిలో వేయాలి.
5. గాంబూసియా చేపలను గ్రామ పంచాయతీ, పట్టణ ప్రాంతాల్లోని నీటి తొట్టెలలోకి వదలాలి.
6. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో వీధి కుక్కల సర్వే చేపట్టి, కుక్కలకు స్టెరైజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలి.



ఆగస్టు 09 – ప్రభుత్వ సంస్థలు/ప్రభుత్వ స్థలాలను శుభ్రపరచడం
1. గ్రామ పంచాయతీలో, పట్టణ ప్రాంతాల్లో అన్ని కుటుంబాలు శుక్రవారం డ్రై డేగా పాటించాలి.
2. అన్ని గృహాలు తమ ఇళ్లను శుభ్రం చేయాలి.
3. అన్ని కార్యాలయాలు డ్రై డేగా పాటించాలి.
4. శిథిలమైన భవనాలు/గోడలను తొలగించాలి.
5. రోడ్డు పక్కన పిచ్చి మొక్కలను తొలగించాలి.

**వనమహోత్సవం**
1. వనమహోత్సవం కింద గుర్తించిన గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థలలోని అన్ని ప్రదేశాలలో మొక్కలు నాటడం పూర్తిచేయాలి.
2. గుర్తించిన ప్రదేశాల్లో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలి.
3. పాఠశాలలు, ఇతర ప్రభుత్వ సంస్థల్లో మొక్కలు నాటాలి.
4. హెూమ్ సైడ్ ప్లాంటేషన్ కింద కనీసం ఆరు మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేయాలి.
5. మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు శ్రమదానం చేపట్టాలి.
6. మునిసిపల్, గ్రామ పంచాయతీలలో పార్కులను శుభ్రం చేయాలి.
7. గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారులు తమ రోజూ వారీ నివేదికలను జిల్లా పంచాయతీ అధికారులకు సమర్పించాలి.

# సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం సంతోషకరం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు, కృతజ్ఞతలు - త్వరలో కృతజ్ఞత సభ ఏర్పాటు



ధర్మపురి ఆగస్ట్ 04 (ప్రజామంటలు): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంద కృష్ణమాదిగ కి అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. త్వరలోనే దళితవర్గాల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపే విధంగా ఒక కృతజ్ఞత సభ ఏర్పాటు.ఇటీవల ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు సుప్రీం కోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్బంగా ధర్మపురి నియోజకవర్గ ఎమ్మార్పిఎస్ మరియు దళిత సంఘాల ఆద్వర్యంలో ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారినీ వారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సుదీర్ఘ కాలంగా చేసిన పోరాటం అనంతరం జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టులో అనుకూలంగా తీర్పు రావడం జరిగిందని దానికి చాలా సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా మా దళిత సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మంత్రివర్యులు దామోదర రాజనరసింహ గారి నేతృత్వంలో మేము ఢిల్లీకి వెళ్లి తెలంగాణ రాష్ట్రం తరపున మా వాదనలు గౌరవ సుప్రీం కోర్టులో వినిపించడం జరిగిందని,సీనియర్ కౌన్సిల్ని ఎంగేజ్ చెయ్యాడానికి ఎంత ఖర్చు అయిన రాష్ట్ర ప్రభుత్వం భరించడానికి సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాకు బరోసా ఇవ్వడం జరిగిందని,దానికి రాష్ట్రంలో ఉన్న మా మాదిగ సోదరుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని,త్వరలోనే దళితవర్గాల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపే విధంగా ఒక కృతజ్ఞత సభను ఏర్పాటు చేయలని మేము నిర్ణయించడం జరిగిందని,దానికి పెద్ద ఎత్తున దళిత సోదరులు తరలి రావాలని,కొద్ది రోజుల తర్వాత ప్రతి మండలానికి స్వయంగా నేనే వస్తానని ప్రతి ఒక్కరి సమస్యలు నేరుగా విని పరిష్కరిస్తామని,మరొక్క సారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,మంద కృష్ణమాదిగ గారికి అభినందనలు,కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా గనవేని మల్లేష్ యాదవ్



మల్లాపూర్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు): తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామాజిక సేవకుడు యువతకు స్పూర్తి ప్రదాత జాతీయ నంది అవార్డు గ్రహిత మరియు లైఫ్ టైం అచీవ్మెంట్ నేషనల్ అవార్డు గ్రహిత,గనవేని మల్లేష్ యాదవ్ నియామకం అయ్యారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ కమిటీ నిర్ణయం మేరకు మల్లేష్ యాదవ్ ని ఆ సంస్థ యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ అప్పగించిన బాధ్యతలను చిత్త శుద్ధితో అంకిత బావంతో సంస్థ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంస్థని రాష్ట్ర వ్యాప్తంగా ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు పాటు పడతానని అన్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నన్ను నియమించిన సంస్థ జాతీయ చైర్మన్ బ్రహ్మశ్రీ ఫ్లోజ్ రాజ్ కుమార్ కు జాతీయ అధ్యక్షులు రంగిశెట్టి రమేష్ కి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వలబోజు మోహన్ రావ్ కి మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియ చేశారు.

# రేషన్, సంక్షేమానికి వేర్వేరు గుర్తింపు కార్డులు!!

తన సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందో తెలుసుకునేందుకు ఏ రకమైన వ్యవస్థ ప్రజావాణి లో ఉన్న అంశంపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు. ఫిర్యాదు మొదట దరఖాస్తు చేసుకున్న సందర్భంలో ఎస్ఎంఎస్ పంపిస్తామని, సమస్య పరిష్కారం అయిన తర్వాత చివరగా మరొక ఎస్ఎంఎస్ మొబైల్ కు పంపిస్తామని ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్ సమావేశంలో వివరించారు. ఫిర్యాదు పరిష్కారం ఏ దశకు చేరిందనే అంశం తెలుసుకునే వ్యవస్థ ప్రస్తుతం లేదని ఆ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**మహిళల కోసం ఆర్థిక సహకారం : భట్టి**

మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇస్తే ప్రయోజనం లేదు వారికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది, అందుకు అవసరమైతే ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ డెస్క్ లను బలోపేతం చేసేలా చర్యలు చేపడితే సీఎంఆర్ఎఫ్ కు సంబంధించి ఫిర్యాదులు తగ్గిపోతాయని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. జీరో విద్యుత్ బిల్లు దరఖాస్తులు తీసుకునే మండల స్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. బీహార్ తో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ పద్ధతులు అవ లంబిస్తున్నాయో అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు విజయవంతంగా పూర్తిచేసిన కొన్ని కేసుల గురించి సమావేశంలో నోడల్ అధికారి దివ్య దేవరాజన్ వివరించారు. తన వ్యవసాయ భూమిలో విద్యుత్ వైర్లు వేలాడుతున్న విషయాన్ని మహబూబ్నగర్ కు చెందిన రైతు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా స్థానిక విద్యుత్ అధికారులు రెండు రోజుల్లోనే పరిష్కరించడం.. ఆనందంగా స్పందిస్తూ అధికారులను అభినందిస్తూ ఆ రైతు అధికారులకు లేఖ రాసిన విషయాన్ని సమావేశంలో వివరించారు. ప్రజావాణి విభాగంలో పనిచేసేందుకు పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని నోడల్ అధికారి దివ్య కోరగా డిప్యూటీ సీఎం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తెలంగాణపై ఎందుకింత నిర్లక్ష్యం?

సక్రమంగా చేయలేక పోయారు. జీహెచ్ఎంసీ, ఫారెస్ట్, కాంట్రాక్టర్ అంటూ సాకులు చెప్పొద్దు" అని మండి పడ్డారు. ఈనెల 8వ తేదీ నుంచి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభిస్తామని నేషనల్ హైవే ఆర్వో తెలిపారు. సెప్టెంబరు చివరి కల్లా ఎలివేటెడ్ కారిడార్ టెండర్ పనులు పూర్తి చేయాలని, పనులు ప్రారంభించిన రెండున్నరేళ్లలోగా ఫ్లైఓవర్ పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు. ఆర్అండ్‌బీ శాఖ అధికారులు ఎక్కువ సమయం ఫ్లైఓవర్ పనులకే కేటాయించాలని సూచించారు.పదేళ్లలో హైదరాబాద్‌ను విశ్వనగరం చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పారు. ఆరేళ్లలో 6 కి.మీ కారిడార్ పూర్తి చేయలేకపోవడం తెలంగాణకు అవమానకరం. ఈ విషయంలో కేటీఆర్ సిగ్గుపడాలి. హైదరాబాద్-విజయవాడ హైవేతో పాటు ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై దృష్టి పెట్టాలని కేంద్రమంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశాం. ఈ కారిడార్ అంశంపై గతంలో ఎంపీగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి పార్లమెంట్‌లో పదిసార్లు ప్రశ్నించారు. ఆదివారం అయినా సరే అధికారులందరూ వచ్చి ఈ కారిడార్ అంశంపై రోడ్ మ్యాప్ ఇవ్వాలని కోరా. పది రోజుల్లో ఉప్పల్ నుంచి ఔటర్ రింగ్‌రోడ్డుకు కలిసే వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తాం. నవంబరు మొదటి మాసంలో ఫ్లైఓవర్ పనులు మొదలుపెట్టి 18- 20 నెలల్లో పూర్తి చేస్తాం. డిసెంబరులో మూసీ పనులు మొదలుపెడతాం. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.7వేల కోట్లు వడ్డీ కడుతున్నాం. సబితా ఇంద్రారెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు మంత్రి పదవి ఇస్తే.. ఆ తర్వాత మంత్రి పదవి కోసం పార్టీ మారారు. సభలో మహిళలు కంటతడి పెట్టలేదు, నవ్వుకున్నారు. కేసీఆర్ ప్రతిపక్ష హోదాలో ఉంటే ఉండాలి లేదా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. నవంబర్‌లో అంబర్‌పేట ఫ్లైఓవర్ ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ కట్టింది కాబట్టే ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయి" అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

# నేటి నుండి బ్రేక్ దర్శనాలు

## రాజన్న ఆలయ ఈఓ వినోద్ రెడ్డి వెల్లడి

రాజన్న సిరిసిల్ల ఆగస్ట్ 04 (ప్రజామంటలు): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో రేపటి నుండి బ్రేక్ దర్శనాలు ఉంటాయని రాజన్న ఆలయ ఈఓ వినోద్ రెడ్డి వెల్లడి.ప్రతి రోజూ రెండు సార్లు భక్తుల సౌకర్యార్థం బ్రేక్ దర్శనాలు. బ్రేక్ దర్శనం టికెట్ ఒక్కరికి 300 రూపాయలు, పదేళ్ల లోపు చిన్నారులకు ఉచిత దర్శనం. ప్రతి రోజు ఉదయం 10.15 నుంచి 11.15 గంటల వరకు ఒకసారి,సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు మరోసారి బ్రేక్ దర్శనం. బ్రేక్ దర్శనం టికెట్ తీసుకున్న భక్తులకు 100 గ్రాముల లడ్డూ ఉచితం. బ్రేక్ దర్శనం టికెట్లను ఆఫ్లైన్ తోపాటు ఆన్లైన్లో కూడా అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

# బంగ్లాదేశ్‌లో చెలరేగిన అల్లర్లు

మంది తీవ్ర గాయాలపాలైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. కేవలం రాజధాని ఢాకాలోనే ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.మరోసారి ఘర్షణలు చోటుచేసుకోవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా ఆదివారం సాయంత్రం నుంచి నిరవధిక కర్ఫ్యూ విధించింది. ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా వేదికలపైనా ఆంక్షలు విధించింది. 4జీ సేవలు నిలిపివేయాలని టెలికాం ఆపరేటర్లను ఆదేశించింది. మరోవైపు నిరసనల పేరుతో విధ్వంసానికి పాల్పడే వారు విద్యార్థులు కాదు.. ఉగ్రవాదులని ప్రధానమంత్రి షేక్ హసీనా పేర్కొన్నారు. అటువంటి వారిని అణచివేయాలని పౌరులకు పిలుపునిచ్చారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గొల్లపల్లి ఆగస్ట్ 04 (ప్రజామంటలు): గొల్లపల్లి మండల కేంద్రంలోని గౌతమ్ విద్యా మందిర్ పాఠశాలలో 2007 - 08 లో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న ఎస్ఎస్సి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గడచిన గత స్మృతులను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎర్ర మల్లేశం, ఉపాధ్యాయులు భాస్కర్, శ్రీధర్, ప్రవీణ్,శ్రీనివాస్,మంజునాథ్,తిరుపతి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కాలనీ కాలనీలలో ఎమ్మెల్యే నాగరాజు పర్యటన



హనుమకొండ / వరంగల్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని మంత్రపురి కాలనీ, కాకతీయ కాలనీ కాలనీలలో పర్యటించి గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో స్మశాన వాటిక మరియు అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారి ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి లేదని గమనించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితిగతన పనులు పూర్తి చేపిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చిన వర్ధనపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షుడు చిర్ర నరేష్ గౌడ్, సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్, గడ్డం శివరాం ప్రసాద్ మరియు మంత్రపురి కాలనీ, కాకతీయ కాలనీల అధ్యక్షులు కాలనీల కమిటీ సభ్యులు కాలనీల ప్రజానీకం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ట్రెండు మారినా... ఫ్రెండ్ మారడు..

## కష్టాల కడలిలో వెన్నంటీ ఉండే వాడే స్నేహితుడు

## ముల్కనూర్ లో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు

భీమదేవరపల్లి ఆగస్ట్ 04 (ప్రజామంటలు): ట్రెండు మారినా.... ఫ్రెండ్ మారడు....అనే నిర్వచనానికి ఆ ఐదుగురు దోస్తులు అని చెప్పవచ్చు. గత 25 సం.ల నుండి కష్టసుఖాల్లో తోడుంటూ, ఒకరికి ఒకరు వివిధ వృత్తుల్లో స్థిరపడి ఉన్నప్పటికిని, ప్రతి సంవత్సరం ఫ్రెండ్షిప్ డే కలుసుకోవడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. పేద వారికి తమ వంతు సహాయం చేస్తూ, ఉదారతను చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గమ్యానికి దిక్సూచిగా నిలుస్తూ, కష్టాల కడలిలో వెన్నంటే ఉండే వాడే స్నేహితుడు అని పేర్కొన్నారు. తోడ బుట్టిన వారితో సైతం చెప్పుకోలేని విషయాలను స్నేహితులతో చెప్పుకో గలుగుతున్నామంటే అది స్నేహం గొప్పతనం అన్నారు. మంచి స్నేహితుడు తోడుగా ఉంటే సాధించలేనిది ఏది ఉండదని, ఇది జగమెరిగిన సత్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్, కృష్ణ, శ్రీనివాస్ రాజేష్, రాజు పాల్గొన్నారు.





శాతవాహన యు.పి.ఎస్. వాణీనగర్, జగిత్యాల పాఠశాల విద్యార్థులచే బోనాల పండుగ. బోనాలు ఎత్తుకుని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టిన అలిశెట్టి ఆన్యూ, రాపర్తి తేజస్విని, పవిత్ర, శ్రీనిధి, శ్రీవర్ధిని, జాస్మిత్ కోర్, హంసవిక, భవగ్న,. పాల్గొన్న చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు, కరస్పాండెంట్ వనమాల గంగాధర్, డైరెక్టర్ రజని, ఉపాధ్యాయురాళ్లు లిఖిత, తరుణి, లహరి, మాధవి, పోషకులు అలిశెట్టి విజయ, లతాశ్రీ, కుంటాల రమ, వొల్లాల మాధవి, సంకు తేజశ్రీ తదితరులు.



## ఎస్సీ, ఎస్టి వర్గీకరణకు ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చరిత్రతాకం

చిగురుమామిడి ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

నవాబుపేట గ్రామం లో మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం చేయడం జరిగింది..మాదిగల 30 ఏళ్ల పోరాటానికి తెరపడింది. వర్గీకరణ పోరాటంలో అడగకుండా అరెస్టులు ఉద్యమాలను ,అడ్డుకున్న పట్టు వీడకుండా న్యాయమైన పోరాటానికి అడుగులు వేసిన ఉద్యమం ప్రారంభించిన తొలి రోజుల్లో ఎన్ని అడ్డంగులు వచ్చిన వాటన్నిటిని ఎదుర్కొని నిలబడే ఈరోజు వర్గీకరణ సాధించా మాదిగల్లో పోరాట స్ఫూర్తిని నింపాం గ్రామస్థాయి నుంచి నగరస్థానం వరకు రిజర్వేషన్లపై చెతనం 'అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు ఎస్సీ ఎస్టీ వర్గాలపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. నవాబుపేట లో అంబేద్కర్ కి పూలమాలవేసి స్లోగన్స్ చెప్పాను ఊరిలో ఉన్న మాదిగలు కలిసి మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పాల్గొన్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బోయినీ ఆది మల్లయ్య, అంబేద్కర్ మాజీ అధ్యక్షుడు బోయిని సదయ్య, మట్టెల కొమురయ్య, బోయినీ వేణుగోపాల్, మట్టల లక్ష్మణ్, బోయిని రాజయ్య, బోయిని సారయ్య, బోయిని శంకర్, బోయినీ వెంకటయ్య, బోయిని ఎల్లయ్య, బోయిని రాజు, బోయిని పోచయ్య,బోయిని శరయ్య, బోయిని సంజీవ్, బోయిని శ్యామ్, కాశిపాక శంకర్, జెరుపోతుల సంపతి, బోయిని శ్రీనివాస్, గుండె బాబు, బోయిని శ్రీనివాస్, ఇతరులు మాదిగ బిడ్డలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎస్టియు నాయకులు

జగిత్యాల ఆగస్ట్ 04 (ప్రజామంటలు):



పిఆర్సి అమలు చేయాలని, ఉపాధ్యాయులకు నెల నెలా పదోన్నతులు పునరుద్ధరించాలని కోరిన ఎస్టీయు. ఇటీవల ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు ప్రక్రియ సజావుగా పూర్తి చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం సమర్పించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతకై సర్వీస్ పర్సన్ లను నియమిస్తామని, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ కల్పిస్తామని చేసిన సీఎం ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఉపాధ్యాయుల ప్రభుత్వ పాఠశాలల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి కి తెలియజేసి సమస్య పరిష్కారం పట్ల చొరవ చూపిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి స్టేట్ టీచర్స్ యూనియన్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి నిరంకుశ వైఖరితో ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని డీఈఓ ను వెంటనే తన మాతృ సంస్థ డైట్ కి బదిలీ ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఎస్టియు నాయకులు కోరారు. ఉపాధ్యాయులకు నెలనెలా పదోన్నతులు కల్పిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2010 లో విడుదల చేసిన 67 జీవో గత ప్రభుత్వం 2016 లో నిలుపుదల చేసిందని, జీవో 67 ను పునరుద్ధరించి వెంటనే నెల నెలా పదోన్నతులు కల్పించాలని కోరారు. సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి వెంటనే ఉపాధ్యాయులకు ఎంఈవోలుగా , జూనియర్ లెక్చరర్ గా పదోన్నతులు కల్పించి ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న 4 డి ఏ లు మంజూరు చేసి పి ఆర్ సి అమలు చేయాలని కోరారు.

## దేవాదుల పైపులైను విషయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని కలిసిన రైతులు

వేలేరు ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

వేలేరు మండల కేంద్రంలోని పులిగుట్ట వద్దకు వచ్చిన పైపులైను, దాని సర్వే కరెక్ట్ చేయకుండా ఒంపు ప్రాంతానికి పైప్ లైన్ వేయడం జరిగింది, దీనివల్ల దాదాపు చాలామంది రైతులు నష్టపోతున్నారు ఒక 50 నుండి 100 మీటర్ల హైట్ హైట్ నుండి ఇట్టి పైపులైను వేసినచో ఈ మూడు గ్రామాల రైతులకు 1000 ఎకరాల వరకు లబ్ధి చేకూరుతుంది ఇట్టి విషయమై కడియం శ్రీహరి దృష్టికి వేలేరు మాజీ సర్పంచ్ మల్లికార్జున్ కడియం శ్రీహరి దృష్టికి తీసుకుపోగా తీసుకుపోగా వెంటనే ఇరిగేషన్ ఈఈ తో మాట్లాడి మీకు సంబంధించిన మ్యాపును చూసి, రైతులు చెప్పింది అనుకూలంగా ఉంటే వెంటనే దాని ఎస్టిమేట్ చేసి నాకు పంపాల్సిందిగా కోరినారు వెంటనే నేను ప్రభుత్వం చే మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దీనికి రైతులు హర్షించారు.

వేలేరు, కమ్మరపేట, నారాయణగిరి రైతులు పాల్గొన్నారు.





## సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా సుభాష్ గౌడ్

ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులుగా డబ్బా గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేరెళ్ల సుభాష్ గౌడ్ ను నియమిస్తున్నట్లు అధ్యక్షులు కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం మెట్ పల్లి పట్టణంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ స్వగృహంలో జరిగిన సమావేశంలో ఆయనకు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ తో కలిసి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... సుభాష్ గౌడ్ గీతా కార్మికుల కోసం నిరంతరం పాటుపడుతుండడంతో వరుసగా రెండోసారి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు ఇదే రీతిలో పని చేయాలని వారు కోరారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కార్యవర్గానికి ఈ సందర్భంగా సుభాష్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కట్ట నర్సాగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



జగిత్యాల ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 247 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 58 లక్షల 20 వేల 500 రూపాయల విలువగల చెక్కులను,57 మందికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 57 లక్షల 6వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ....జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని ప్రజలకు అనునిత్యం సేవ చేస్తా. ప్రతిపక్ష నాయకులు ఎన్ని విమర్శలు చేసిన పట్టించుకునే అవసరం లేదు. నా జీవితం తెరిచిన పుస్తకం. కాంగ్రెస్ హయాంలో రేవంత్ రెడ్డీ నాయకత్వంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తాం. రెట్టింపు నిధులు తీసుకువస్తాం.ఇండ్లు లేని నిరుపేదలకు సైతం డబల్ బెడ్ రూం ఇండ్ల ఇందిరమ్మ ఇండ్ల పథకం మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేశ చరిత్ర లోనే రైతులను అప్పుల భాద నుండి విముక్తి కోసం ఏక కాలంలో 31 వేల కోట్ల తో ఒక్కో రైతు కుటుంబానికి 2 లక్షల రైతు రుణ మాఫీ చేయటం ఒక సువర్ణ అధ్యాయం అని అన్నారు. బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి,ప్రాజెక్ట్ లకు,సంక్షేమ పథకాలకు పెద్ద పీఠ వేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోనే సిఎం సహాయ నిధి చెక్కులను అత్యధికంగా జగిత్యాల లో పంపిణీ చేశామని, నాయకులు, కార్యకర్తలు సహకారంతో సాధ్యం అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లాఅధ్యక్షులుగా కాంతాల శ్రీనివాస్ రెడ్డి



చిగురుమామిడి ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవ్వడం పట్ల సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీటీసీ అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి మండల సహాయ కార్యదర్శి అందె చిన్న స్వామి, సీపీఐ ఇందుర్తి గ్రామ శాఖ కార్యదర్శి ఎండి ఉస్మాన్ పాషా తో పాటు జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి పలువురు సి.పి.ఐ నాయకులు,రైతు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు కాంతాల శ్రీనివాస్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా సి.పి.ఐ. లో పని చేస్తూ, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శిగా, మండల కార్యవర్గ సభ్యులుగా, రైతు సంఘం మండల కన్వీనర్ గా పనిచేశాడని, నిరంతరం ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించాడని ఇటు మండలంలో అటు జిల్లాలో పార్టీ, రైతు సంఘం పిలుపుమేరకు అనేక ధర్నాల్లో రాస్తారోకోల్లో పాల్గొని ఉద్యమించాడని అలాంటి రైతునాయకుడు నేడు రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జోరుగా, దర్జాగా ఇసుక దందా ?

వేలేరు ఆగస్ట్ 04 (ప్రజామంటలు):



వేలేరు మండల కేంద్రంలో జోరుగా, దర్జాగా ఇసుక రవాణా దందా మండలంలో ఉన్న కొన్ని గ్రామ శివారుల ఉన్న వాగుల నుంచి ఇసుక అర్ధరాత్రి పూట రవాణా చేస్తున్న మాఫియా కి కొంతమంది రాజకీయ నాయకులు అండదండలు ఉన్నాయని మండలంలో ఇసుక డంపులుగా చేసి విక్రయిస్తున్న అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకుపోవడం గమనాధమని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోని వాళ్లపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## గల్ఫ్ కార్మికుల సంక్షేమ వ్యవస్థ రూపకల్పనలో కీలక పాత్ర పోషించనున్న సీనియర్ ఐఏస్ అధికారి వి. శేషాద్రి

హైదరాబాద్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని అసెంబ్లీ ఆవరణలో కలిసే క్రమంలో... గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధులు దొనికెని క్రిష్ణ, మంద భీంరెడ్డి, టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ లు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) లో ప్రిన్సిపల్ సెక్రెటరీగా పనిచేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి వి. శేషాద్రిని 2 ఆగస్ట్ 2024 నాడు అసెంబ్లీ ఆవరణలో కలిసి ఒక వినతిపత్రం సమర్పించారు. కర్ణాటకకు చెందిన వి.శేషాద్రి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ క్యాడర్ లో 1999 బ్యాచ్ ఐఏఎస్ అధికారిగా నియమితులయ్యారు. తర్వాత తెలంగాణ క్యాడర్ కు కేటాయించారు. మన్మోహన్‌సింగ్, నరేంద్రమోదీ హయాంలో ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఓ) లో జాయింట్ సెక్రెటరీగా ఆరేళ్ళ పాటు పనిచేసిన ఆయనకు చిత్తశుద్ధి కలిగిన ఉత్తమ అధికారిగా పేరున్నది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన గల్ఫ్ హామీల అమలులో సీనియర్ ఐఏఎస్ అధికారి వి.శేషాద్రి ప్రముఖ పాత్ర వహిస్తారని తెలుస్తున్నది. సెప్టెంబర్ 17 లోగా హైదరాబాద్ లోని 'ప్రజా భవన్' ఆవరణలో 'తెలంగాణ గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు' ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందని గల్ఫ్ సంఘాల ప్రతినిధుల సమావేశంలో సీఎం ఏ. రేవంత్ రెడ్డి 2024 ఏప్రిల్ 16న ప్రకటించిన విషయం తెలిసిందే. విదేశాలకు వలస వెళ్లిన కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసే విషయాన్ని తమ ప్రభుత్వం జాగ్రత్తగా అధ్యయనం చేస్తోందని సీఎం అన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి వి.శేషాద్రి సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో కేరళ, ఫిలిప్పీన్స్ లు అమలు చేస్తున్న ప్రవాసి విధానాలను అధ్యయనం చేసి ఇప్పటికే పాలసీ డాక్యుమెంట్‌ను సిద్ధం చేసినట్లు సీఎం తెలిపారు. ఓవర్సీస్ బోర్డుకు నేతృత్వం వహించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమిస్తామన్నారు.

## అతిత్వరలోనే ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ అమలు టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్




జగిత్యాల ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

గత పది సంవత్సరాలుగా లేని ప్రమోషన్లు, బదిలీల కల సాకారం చేసి, వందలాది కోర్టు కేసుల ద్వారా నమ్మకం కోల్పోయిన వేలాది మంది ఉపాధ్యాయులకు పదోన్నతుల కల సాకారం చేసిన ప్రభుత్వం, తప్పక సర్వీస్ రూల్ సమస్యను అతి త్వరలో పూర్తిచేసి మండల విద్యాధికారుల నియామకానికి చర్యలు చేపడుతుందని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని, వారు మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, ముఖ్యమంత్రి మన సమస్యలను సావధానంగా విని, పరిష్కారం కొరకు మార్గాలను అన్వేషించే మనస్తత్వంతో ముందుకు పోతున్నారని, వారి ద్వారా సర్వీస్ రూల్స్ వంటి అపరిష్కృత సమస్య అతి త్వరలోనే పరిష్కారం పొంది, అన్ని మండలాలకు మండల విద్యాధికారులు వచ్చే విధంగా చర్యలు ఉండబోతున్నావని ఆశాభావం వ్యక్తం చేశారు. జీవో 11, 12 లను సవరించి బిఈడి చేసిన ఉపాధ్యాయులందరికీ పిఎస్ హెచ్ఎం పదోన్నతికి అర్హత కల్పించుటకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని త్వరలోనే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయ పోస్టులు మంజూరు చేస్తూ, వాటిలో ఎస్జిటి ఉపాధ్యాయులు అందరికీ పదోన్నతి అవకాశం కల్పించబడుతుందని, ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పాఠశాలకు స్కావెంజర్ పోస్టులు మంజూరి చేయడం, అదేవిధంగా ఉచిత విద్యుత్తును అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి టిఆర్టిఎఫ్ పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. సొంత జిల్లాలు దాటి పనిచేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జీరో సర్వీస్ ప్రాతిపదికన బదిలీ చేపట్టి, సొంత జిల్లాలో పనిచేయుటకు కావలసిన అంశాలను సంఘం ప్రాతినిధ్యం చేసి ఉందని పేర్కొన్నారు. 317 ఉత్తర్వుల మేరకు నష్టపోయిన ఉపాధ్యాయులందరికీ స్థానిక జిల్లాలో బదిలీ కొరకు రాష్ట్ర సంఘ పక్షాన కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజభీంకార్ గోవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానందరావు, బొల్లె చిన్నయ్య, బేతి సాయికృష్ణ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గంగుల రణధీర్, రాష్ట్ర కార్యదర్శి అంబాజీ నాయక్, నాయకులు దాసరి భీమయ్య, ముక్కెర శేఖర్, సతీష్ గౌడ్, ఓదెల శేఖర్, నాగేశ్వర్, ప్రవీణ్ కుమార్, సమియోద్దీన్, అన్వర్, రాజ్ కిషోర్, రాజు, శేఖర్, రవీందర్, శ్రావణ్, రమేష్, రాజ్ కుమార్, లక్ష్మీకాంతం, అనిల్, గంగాధర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నిరవధిక నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే

జగిత్యాల ఆగస్ట్ 04 (ప్రజామంటలు):




జర్నలిస్టుల ఇండ్ల మంజూరుకు అన్ని విధాలుగా కృషి చేస్తా ఎమ్మెల్యే సంజయ్ కుమార్. జగిత్యాల జర్నలిస్టులు ఇళ్ల స్థలాల సాధన ఉద్యమ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 1:00 గంటలకు జిల్లా కేంద్రం లోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట చేపట్టిన జర్నలిస్టుల నిరవధిక నిరసన దీక్ష కు హాజరై సంఘీభావం తెలిపి, జర్నలిస్టుల ఇండ్ల మంజూరుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని, గతం లో స్థలం కేటాయించడం జరిగింది అని, ముఖ్యమంత్రి దృష్టికి సమస్యని స్వయంగా తీసుకెళ్తానని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

## "స్నేహబంధం"

తల్లి ఎడబాసినా
అర్థరాజ్యమిచ్చి అక్కున చేర్చుకుంది మైత్రే.
తండ్రి అడవుల పాలు చేసినా
రామసేతు నిర్మించి రక్షగా నిలిచింది మైత్రే.
పేదరికం పాతాళానికి తొక్కినా
కుచేలుడిని కుబేరుడిగా మార్చింది మైత్రే.
కన్నవారు మనతో ఉన్నట్టుగా
తోడబుట్టని తోడుగా
గురి తప్పని గురువు శిక్షణలా
లేమిని పొమ్మనేట్టుగా
కలిమిని పులిమినట్టుగా
చెలిమి సంకెళ్ళతో బంధించినట్టుగా
అరే మామా !
అరే బావా !
అనే అన్ని బంధాల ఆలంబనే
ఈ "స్నేహబంధం"

-ధూళిపాళ్ళ మాధవికిషోర్
గుంటూరు, 9949735253

# పరమ పవిత్రం... శ్రావణ మాసం



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

చైత్రాది మాస గణనలో శ్రావణం, అయిదవది ఉత్కృష్ట మైనది. విష్ణుమూర్తి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం. ఈ నక్షత్ర యుక్త పూర్ణిమ కలది కావటం చేత ఈ మాసానికి శ్రవణము అనే పేరు వచ్చింది. శ్రీకృష్ణ భగవానుడు పుట్టిన మాసమిది హయగ్రీవ ఉత్పత్తి కూడా ఈ మాసంలోనే. గరుడుడు అమృత భాండాన్ని ఈ మాసంలోనే సాధించాడు.

"వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే, జగత: పితరం వందే పార్వతీ పరమేశ్వరం "అని మహాకవి కాళిదాసు వాగర్థముల జ్ఞానానికై పార్వతీ పరమేశ్వరులను ప్రార్థించాడు. వాగర్థములవలె కూడియున్న పార్వతీ పరమేశ్వరులు జగజ్జననీ జనకులు.

ఈశానాం సర్వ విజ్ఞానం. ఎల్లవిద్యలకు ఈశ్వరుడు పార్వతీ పతియే. అందుకే వేదం 'ప్రథమో దైవ్యో భిషక్' అని స్తుతిస్తున్నది. "అంత్యజో విధిమోనిపివా మూరో?వా, పండితోవా, పంచాక్షరీం జపేన్నిష్ఠో ముచ్యతే పాప పంజరాత్ " అని శివపురాణం తెలుపుతున్నది. పూజా సంస్కారాలు తెలియని వారునూ, వేదం తెలియని వారైననూ, మూరు?లూ, పండితులూ ఎవరైననూ, ఓం నమఃశివాయ అని పంచాక్షరీ జపం పఠిస్తే, సర్వపాపాలూ, కష్టాలూ, దు:ఖాలూ పటాపంచల వుతాయని శివపురాణం స్పష్టం చేస్తున్నది. "నభోమా సేతుయో మర్త్య: లింగం శైవం సమర్చయేత్, పశ్యేద్యా పూజితం దేవం, సాయుజ్యం సోనిధి గచ్ఛతి". లోకేశ్వరుడు, అభయంకరుడైన శంకరుని శ్రావణమాసం అందునా ప్రత్యేకించి, సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో పూజిస్తే శివసాయుజ్యం పొందగలని పురాణాలు విశదీకరిస్తున్నాయి.

న్యాసము అనగా ఐక్యము చేసుకోవడం. పూజకు పూర్వం రుద్రుడిని, లింగంలో నిలుపుకుని, తాను రుద్రుడై, ఆ రుద్రుడిని అభిషే కించాలి. అందులకై మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో, కనీసం శ్రావణ సోమ వారమైనా శివుని పూజించి, నిరాహారం, ఉపవాసం లేక ఏకభుక్తం చేయాలి. చంద్రమా మనసో జాతః అంటే చంద్రుడు మనస్సుకు కారకుడు. శివుడి తలపైన నెలవంక ఉంటుంది. సోమవారాలు చంద్రునికి సంబంధించిన పాలు, బియ్యం, తెల్లని వస్త్రాలు దానం చేయడం వల్ల చిత్త చాంచల్యం నుంచి బయట పడ గలుగుతారు. మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. బుద్ధిలో విశ్లేణశక్తి పెరుగు తుంది. "సోమవారం వ్రతం కార్యం, శ్రావణీవై యధావిధి, శక్తేన్ పోషణం కార్యం, అధవా నిశి భోజనం". "సోమవారే చతుర్దశ్యాం, కృష్ణపక్షే విశేషిత:, శ్రావణే పూజయేర్లింగం, శ్రేయోర్థ" రాఘవార్చితం".

ద్వాదశ మాసాల్లో శ్రావణం అత్యంత శ్రేష్ఠమైన పవిత్ర మాసం. వేసవి తాపంతోనున్న జీవకోటికి వర్షాలతో సేద తీరి ప్రాణం లేచి వస్తుంది. పాడి పంటలు, కూరగాయలు సమృద్ధియై పుష్పాలు, వృక్షాలు పచ్చదనంతో కళకళలాడుతూ, వింతశోభలు కూర్చుకుంటాయి.

ఈకాలంలో. పూజాక్రతువులకు, దానధర్మాలకు, దాతలకు, భోక్తలకు అనువైన మాసమిది. సృష్టి, స్థితి, లయకారులైన జగజ్జననీ జనకులు పార్వతీ పరమేశ్వరులు ఈపరమపవిత్ర మాసంలోనే సృష్టికార్యాన్ని ప్రారంభించారని పెద్దల ఉవాచ. మానవ దంపతులుకూడా శ్రావణ మాసాన్ని శుభ దినాలుగా ఎంచుకుంటారు. అంతేగాక శ్రావణ మాసంలో, హిందూ పండుగలు అధికంగా ఉంటాయి. వారానికి ఉన్న ఏడు రోజులలో మాఘ మాసంలో ఆదివారాలు, కార్తీకమాసంలో సోమవారాలు, మార్గశిర మాసంలో లక్ష్మీ వారాలు మహిమాన్వితాలుగా ఉన్నాయి.

ఆది, సోమ లక్ష్మీ వారాలు పోతే, ఇక మిగిలిన నాలుగు వారాల్లో మూడు వారాలు ఒక్క శ్రావణ మాసంలోనే మహత్తు కలవిగా ఎంచ బడుతున్నాయి. శ్రావణ మాసంలో శని వారాలు, మంగళ వారాలు, శుక్ర వారాలు ఎక్కువ నియమ నిష్టలను కోరేవిగా ఉన్నాయి. శ్రావణ సోమవారం శివారాధన, శ్రావణ మంగళవారం - గౌరీ పూజ, శుక్రవారం - వరలక్ష్మీ వ్రతం, శనివారం - విష్ణు పూజ, నాగుల చవితి, నాగపంచమి, గరుడ పంచమి, శ్రీకృష్ణ జన్మాష్ఠమి, పుత్రదైకాదశి, ఉపాకర్మ (యజ్ఞోపవీత ధారణం), రాఖీ పండుగ, హయగ్రీవ జయంతి, అజైకాదశి, పొలాల అమావాస్య, మొదలగు పండుగలు ఉండే శ్రావణమాసం



లక్ష్మీపార్వతులకేగాక, హిందువులకు అత్యంత ఇష్టదాయకం. ప్రధానంగా ఈ మాసంలో మహిళలకు వరలక్ష్మీ వ్రతం, నూతన వివాహిత యువతులకు మంగళ గౌరీ వ్రతం ఆచరించే సాంప్రదాయం ఉంది. శ్రావణం దేవుడికి, భక్తుడికి అనుసంధానం కావించే మాసం. జలప్రియుడైన గంగాధరునికి దోసెడు నీటితో అభిషేకించి, పిడికెడు భస్మం పూసి, ఒకే ఒక్క మారేడు పత్రం సమర్పించి, కైమోడ్పులిడితే సంతుష్టుడై సర్వ భోగాలను సమకూర్చగలడని ప్రతీతి. బోలా శంకరుడు జల (గంగా) ప్రియుడు. ఈ నెల సోమ వారంతో శ్రావణ మాసారంభం కానుండగా, నెల రోజులపాటు వివిధ ఆలయాలలో, శివ పంచాయతనాలలో, ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వ హించ నున్నారు. శివాలయాలలో అనునిత్యం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సకృతావర్తన రుద్రాభిషేకాలు అష్టోత్తరాలు, లలిత సహస్రనామాలు పారాయణ కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. శ్రావణ, భాద్రపద మాసాలు వర్షాకాలం. ఈ కాలంలో వర్షాలు పడతాయి. అన్ని రకాల ఆహార పదార్థాలు తినకుండా జాగ్రత్త వహించాలి. శరీరంలో వేడి పుట్టించే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.

## ఇల్లే స్వర్గం

మనిషి ఎంత బయట తిరిగినా మళ్ళీ సాయంత్రానికి లేదో రాత్రికి లేదా రెండు మూడు రోజులకు లేదు కొన్ని నెలలకి మళ్ళీ చేరుకోవలసింది ఒక స్థిరనివాసం. అంటే తన స్థిరమైన ఇల్లు.ఆ ఇల్లు కూడా భార్య భర్త ఇద్దరూ ఉద్యోగులు ఐనా సరే ఇంటికి చేరేటప్పటికి జీవిత భాగస్వామి ఇంట్లో ఉండడం ఒక గొప్ప అదృష్టం.చేసిన కష్టం అంతా మర్చిపోయి కొద్దిసేపు అన్నా సేదదీరే వీలున్న ఒక మంచి ఆధారం.

కని దురదృష్టవశాత్తు నేటి యువతరం ఎందుకో అందరూ కాదు%౫% కొందరు పెళ్ళిళ్ళు వాయిదాలమీద వాయిదాలు వేసుకుంటూ పోతున్నారు. దీనికి అమ్మాయిలని, అబ్బాయిలనీ మినహాయింపు లేదు.

అమ్మాయిలు చాలామంది తమకి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తలిదండ్రులు కల్పించిన ఆర్థిక అవసరాల మేరకే చదువుకొని ఉద్యోగాలు ఏదో ఒకటి చేసుకుంటున్నారు.చాలామంది తలిదండ్రులు తమ శక్తికి మించి కూడ లింగ బేధం లేకుండా చదివిస్తున్నారు.అట్లా కొంతమంది అమ్మాయిలు ఎక్కువ వేతనంతో స్థిరపడుతున్నారు.వాళ్లకి పెళ్లి సంబంధాలు వెతుకుతున్నపుడు తక్కువ వేతనం ఉన్న అబ్బాయిలను సహజంగానే పురుషాధిపత్య సమాజమే మనది ఇంకా కనుక తిరస్కరిస్తున్నారు అమ్మాయిలు, పేరెంట్స్ కూడ

ఇది తప్పు కాకపోవచ్చు.వరహీనం కావచ్చు.కని సమాన హక్కులు అంటూ మనం గట్టిగా వాదిస్తూ ఆ దిశగా అడుగులు వేశాము.నడక సాగిస్తున్నాము. మరి అబ్బాయిలు తక్కువ వేతనంతో ఉన్నా, లేదా ఉద్యోగం లేకున్నా ఇంట్లో ఉండి అన్ని పనులు చూసుకుంటారేమో కనీసం ఒకసారి చర్చించవచ్చు కదా అమ్మాయిలు. ఈ విషయంలో కేరళ కొంత నయం అనిపించింది.అక్కడ స్త్రీలు, పురుషుల్లో చాలా మంది కూడ సెలెబ్రిటీలతో సహా కుటుంబవిలువలకు కొంచెం మంచిగానే విలువ ఇస్తారు. వయోజనులని కొంచెం మర్యాదగా చూసుకోవడం కూడ వాళ్ళు బాధ్యతగా భావిస్తారు.భార్య ఉద్యోగానికి వెళితే అన్ని పనులు చూసుకోవడమే కాకుండా బీడీలు చుట్టడం లాంటివే కాకుండా ఇంటి చుట్టుపక్కల చిన్నగ ఐనా సరే ఆదాయం వచ్చే పనులు భేషజం లేకుండా చేస్తారు. ఇంట్లో మొక్కలు ఇంటి అవసరాలకు పనికి వచ్చేట్టు పెంచడం అయితే అక్కడ చాలామంది ఇష్టంగా చేసే పనే.ఎక్కడో ఒక దగ్గర ఏ అవకాశం ఐనా దుర్వినియోగం అవడం

ఆడమగ,పిల్లపెద్ద,బీదధనిక తేడా ఏముండదు.అంతమాత్రాన అందరినీ ఒకే గాట కట్టేయలేము కదా!

నిజంగానే అబ్బాయిలు కొందరు సమయ పాలన లేక, చెడు సావాసాలతో, చెడు వ్యసనాలకు తొందరగా అలవాటు పడతారు. అయితే ఆ వెసులుబాటు దిశగా అబ్బాయిలు తప్పటడుగులు వేయడంలో

తలిదండ్రుల పాత్ర ఎంతో కొంత కాదు చాలానే ఉంటది. "మొక్కై






వంగనిది మానై వంగునా".

అమ్మాయిలు ఒక్కసారి ఆలోచించాలి. అబ్బాయిలు కూడ ధైర్యంగా ముందుకు వచ్చి అమ్మాయిలని వాళ్ల తల్లిదండ్రుల్ని ఒప్పించగలగాలి. మేము చక్కగ ఇంటి పనుల్ని చేయగలం.పిల్లల్ని చూడగలం అని.

ఇప్పటికే కొంత వాతావరణం మారి ఇద్దరు ఉద్యోగస్థులు అయినపుడు వంతుల వారీగా పిల్లల్ని, ఇంట్లో వున్న వయోజనుల్ని చూసుకుంటున్నారు కని చాలామంది అమ్మాయిలు తక్కువ జీతం ఉన్నవాళ్ళ పెళ్లి సంబంధం వైపు మొగ్గు చూపడం లేదు.

ఇద్దరు ఉద్యోగస్థులు అవడం,పిల్లల్ని కేర్ టేకర్ దగ్గర ఉంచడం లేదా ఇంట్లోనే పర్మనెంట్ మనుషులని పిల్లల్ని చూడడానికి పెట్టుకున్నా ఎన్ని కష్టాలో చూస్తున్నాము, వింటున్నాము. అత్తమామలు వాళ్ళు కూడా ఉద్యోగస్థులే ఎక్కువ మంది ఉంటున్నారు. అప్పుడు తల్లి తండ్రి ఎవరో ఒకరు ఉండగలిగితే ఎంత బాగుంటుంది.చదువు,విజ్ఞానము,డిగ్రీలు సంపాదనతోనే ముడిపడినంత కాలం చక్కటి సమాజ వ్యవస్థ గూర్చి ఎన్ని సభలు,సమావేశాలు,పుస్తకాలు రాసిన ప్రయోజనం శూన్యం. ట్రెండ్ మారిందని వివాహ వ్యవస్థ సన్నగిల్లింది అని,సహజీవనం అని,పిల్లలని బలవంతం చేయకండని రకరకాలుగా వ్యాఖ్యానాలు వింటున్నాము.కౌన్సెలింగ్ సెంటర్లు కొల్లలుగా వెలుస్తున్నాయి.ఐనా పెళ్లి సంబంధాలు కుదిర్చే సంస్థలు కూడ కొత్తవి రోజూ పుడుతూనే ఉన్నాయి కదా!

అంతేనా ఏడు పదుల్లో కూడ ఒంటరి దంపతుల తోడు కోసం మేమున్నాం అనే సంస్థలు కూడా ఎన్నో ఉండడం మనం రోజూ మీడియా సాధనాల్లో చూస్తూనే ఉన్నాం.అమ్మాయిలు ఐనా అబ్బాయిలు ఐనా ఎనింట్లో తోబుట్టువుల బాధలు అవసరాలు ఎట్ల గమనించి ఎంత వీలైతే అంత సహాయం చేయగలుగుతామో అదే ఔదార్యం జీవితమంతా మనతో ఉండబోయే వారిపట్ల చూపలేమా? ఖచ్చితంగా చూపగలం.అదే సమయంలో ఇతరులు వీళ్ల మధ్యన దూరి వినోదం చూపిద్దాం అనో చూపిస్తాం అనో అనుకుంటే తెలివిగా మసులుకోవాలి అని ముందే గట్టిగా నిర్ణయించుకోవాలి. ఏ కాలం ఐనా 'ఇంటిని మించిన స్వర్గం లేదు'.ఈ విషయం మనం కొంచెం తీవ్రంగా తీసుకుంటే ఒక గొప్ప ఇల్లు మనదే అవడం ఖాయం.

భోజన్నగారి అనసూయ
నిజామాబాద్.

# శుభకరం శ్రావణం



ఈ ప్రకృతిలో గ్రీష్మ ఋతువు పూర్తయి వసంత ఋతువు ప్రారంభమయ్యేశుభ సందర్భంగా తెలుగుసంవత్సరాది వస్తుంది.

అప్పటి నుండి వసంతం వర్షం జీవితానికి హర్షం.చైత్రం,వైశాఖం, జ్యేష్టం, ఆషాడం ఈ నాలుగు మాసాలు మనకు హర్షదాయకం గానే గడిచిపోతాయి ఇక శ్రావణం రానే వస్తుంది. శ్రావణం రాగానే వ్యవసాయ పనులు తగ్గుతాయి. అందువల్ల కుటుంబాల్లో ఇతర కార్యక్రమాలపై దృష్టి మరల్చే అవకాశం ఉంటుంది.

**అధ్యయనానికి అనువైన సమయం:**

వర్షాలు సకాలంలో కురిసి భూంమ్మీదపంటలు బాగాపండడంవల్ల వ్యవసాయం మీద నుంచి పంట ల రక్షణ మీదికి రైతుల దృష్టి మరుగుతుంది అంతేకాకుండా ఈ శ్రావణ మాసంలో అధ్యయ నానికి అనుకూలంగా ఉంటుంది పూర్వకాలం నుండి కూడా వేదా ధ్యయనానికి శ్రావణ పౌర్ణమిని ప్రారంభ దినంగా ఎంచుకున్నట్లు చరిత్ర ద్వారా మనకు తెలుస్తుంది వేదా ధ్యయనానికి జ్ఞానసము పార్జనకు ఈ శ్రావణ పౌర్ణమి రోజే శ్రీకారం చుట్టడం ఆనవాయి తీగా వస్తున్న సత్ సంప్రదాయం పూర్ణిమ తో ప్రారంభ మయ్యే పున్నమిలా నిండుగా వెలుగుతూ ఉండాలని ఆశాభావం కూడా ఇందులో ఉన్నది

**వరలక్ష్మి వ్రతం:**

శ్రావణమాసంలో ఎన్నో వ్రతాలు ఎన్నో ఉత్సవాలు చేసుకునే ఆచారం అనాదిగా వస్తుంది పున్నమికి ముందున్న శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం చేస్తారు ఇది సర్వసాధారణంగా రెండో శుక్రవారం వస్తుంది అయితే మూడో శుక్రవారం కూడా జరుపుకునే ఆచారం ఉన్నది శ్రావణంలో ప్రతి శుక్రవారం వ్రతాలు చేస్తారు స్త్రీలకు శ్రావణమాసం అంటే ఎంతో భక్తి శ్రద్ధ వారు చేయాలనుకున్న వ్రతా లను ఈ మాసం నుండే ప్రారం భిస్తారు.

**రక్షాబంధన్, రాఖీపౌర్ణమి,జంధ్యాల పున్నమి :**

శ్రావణ పౌర్ణమి నాడు దేశమంతా రక్షాబంధన ఉత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ వారు నిర్వహించే ఈఉత్సవం విశ్వ వ్యా ప్తంగా సామాజిక ఉత్సవం గా ఎంతో గొప్పగా జరుపుకో వడం మనం నేటికి చూడవచ్చు. ఎవరికి వారు రక్ష ధరించుకోకుం డా "నాకు నీవు రక్ష. నీకు నేను రక్ష. మనం ఇరు వురం ఈ దేశా నికి, ధర్మానికి రక్షకులం." అనే, పవిత్ర సంకల్పం తో, పరస్పర సుహృత్ భావనతో రక్షలు కట్టు కునే ఆచారం నేటికి కొనసాగు తూంది.

దక్షిణ భారత దేశంలో శ్రావణ పౌర్ణమి నాడే జంధ్యాలు ధరించే ఆచారం అనాదిగా వస్తున్నది. ఋగ్వేదాన్ని అనుసరించి ఒక రోజు ముందే నూతన యజ్ఞోపవీ తం ధరిస్తారు. ఈ పౌర్ణమిని నూలు పున్నమి అని జంధ్యాల పున్నమి అని కూడా పిలుస్తారు. పట్టు లేదా నూలు వస్త్రధారణం వ్రతదీక్షకు సంకేతంగా భావిస్తారు

**మంగళ గౌరి వ్రతం:**

శ్రావణ మాసంలో మొదటి మంగళవారం నాడు శ్రావణ మంగళ గౌరి వ్రతం నిర్వహించే సంప్రదాయం అనాదిగా వస్తు న్నది. మంగళవారం నాడు గౌరిదేవిని పూజించడం వల్ల జీవితం సౌఖ్యవంత మవుతుందని మహిళల విశ్వాసం. ముఖ్యంగా ముత్తైదువ స్త్రీలకు ఇది ఎంతో శుభదాయకము.

**శ్రీకృష్ణ జన్మాష్టమి:**

శ్రావణ మాసంలోని బహుళ అష్టమి నాడు శ్రీకృష్ణ జన్మాష్టమి లేదా శ్రీకృష్ణ జయంతి నిర్వహిస్తా రు అనేక ప్రదేశాల్లో బాల బాలిక లకు చిన్ని కృష్ణుని వేషం వేసి బాల గోకులం నిర్వహిస్తారు. ఆబాల గోపాలం ఈ వేడుకను దర్శించి ఎంతో సంతోషిస్తారు. తమ పిల్లలను చిన్ని కృష్ణుని రూపంలో చూసుకొని తల్లిదండ్రులు ఎంతగానో మురిసిపోతారు. శ్రావణ బహుళ చతుర్దశి నాడు కూడా వ్రతాలు చేసే ఆచారం ఉన్నది.

**నాగులచవితి, నాగులపంచమి:**

ఈ మాసంలోనే శుక్ల పంచమి నాడు నాగుల పంచమి నిర్వహి స్తారు. కొందరు అంతకు ముందు వచ్చే చవితిని నాగుల చవితిగా నిర్వహిస్తారు. నాగులను పూజిం చే ఆచారం ఈ పండుగనాడు మనం చూస్తాము. పాము పుట్ట లో పాలు పోస్తారు. నాగులను ఆరాధించే పద్ధతి అనాదిగా ఈ దేశంలో కొనసాగు తున్నది. విషాన్ని కూడా అమృతంగా మార్చుకోవాలి అన్నదే ఈ పం డుగ ద్వారా మనకు అందు తున్న సందేశం.

**శ్రావణం ఇచ్చే సందేశం:**

ఈ మాసంలో ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి రోజు పండగే ఆషాడంలో బోనాలు తీసి అమ్మ వారిని ఉపాసించి శక్తిదేవతగా కొలిచి శక్తిని సమపాధించడం ఆ తర్వాత వచ్చే శ్రావణంలో జీవితా న్ని సౌభాగ్యమయం సౌందర్యమ యం చేసుకోవడానికి ప్రయత్నిస్తా రు ఈ మాసంలో స్త్రీలు లక్ష్మీదేవి ని ఆహ్వానించి భక్తిశ్రద్ధలతో పూజి స్తారు. నిత్య నిత్య పసుపు కుంకుమలతో స్త్రీలు శోభితులై గృహాలను అలంకారమయం ఆనందమయం చేస్తారు. ఏది ఏమైనా ఈ శ్రావణం మానవుడిని నిత్య కర్మిష్టిగా జీవించమని, మనసును నిగ్రహించుకోమని, విజయాలను సాధించమని, దృఢచిత్తుడి గా మారమని ఉపదేశిస్తుందని మనమంతా గ్రహిద్దాం. శుభం భూయాత్

"సాహిత్య కళా విభూషణ"
చౌడూరి నరసింహారావు
కవి,రచయిత,విశ్లేషకులు
చరవాణి:9705100788

# దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి ఆత్మజ్ఞానమే అసలైన సిరి

## ఇంటింటా భగవద్గీత ప్రచారం





ఎల్కతుర్తి ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ధర్మ ప్రచారం ఇంటింటికి గ్రంథ ప్రచారం నిర్వహించారు త్రిమత ఏకైక గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా 100 కు పైగా గ్రంధాలు రచించి ఆత్మజ్ఞానాన్ని బహిర్గతం చేశాడన్నారు ఎన్నో ఆధ్యాత్మిక రహస్యాలను విప్పి చెప్పి మోక్షమార్గం గురించి బోధించాడన్నారు మనమంతా పెద్దలు చెప్పిన సామెతలు పొడుపు కథలను నిత్య జీవితంలో ఉపయోగిస్తుంటాము వాటికి మనం తెలిపిన అర్థం చెప్పుకుంటాము కానీ వాటి వెనక ఉన్న అసలైన భావాన్ని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు బహిర్గతం చేశాడన్నారు. మనమంతా దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెతను వాడుతుంటాము. ఈ సామెతకు మనకు తెలిసిన అర్థమేమంటే ఏ అవకాశము వదిలిపెట్టకుండా వీలైనంత ప్రపంచదనము కరెన్సీ బంగారం స్థిరాస్తులు సంపాదించుకోమనేలా భావిస్తుంటాము. అది సరైన అర్థం కాదని దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని అంటే శరీరంలో ఆత్మ (దీపం) ఉన్నప్పుడే దేవుడి జ్ఞానం తెలుసుకొని దేవదేవుడైన పరమాత్మలోనికి ఐక్యం అయ్యేలా ప్రయత్నం చేయడమని అసలైన అర్థాన్ని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరించడం జరిగింది. సృష్టిలోనీ జీవరాశుల్లో మానవజన్మ ఉన్నతమైనది అన్నారు మానవజన్మ లభించినప్పుడు కాలాన్ని వృధా చేయకుండా దేవుడి జ్ఞానం తెలుసుకునేందుకు శ్రద్ధ చూపాలన్నారు. తరువాత జన్మ మానవజన్మ లభిస్తుందన్న నమ్మకం లేదన్నారు ఒకవేళ మానవజన్మ లభించిన దేవుడి జ్ఞానం తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పలేమన్నారు. బాల్యము యవ్వనము కౌమారం వృద్ధాప్యము అనే నాలుగు దశలుగా మానవ జన్మ ఉంటుందన్నారు. బాల్యంలో బుద్ధి వికాసం లేకపోవడం వృద్ధాప్యంలో మనసు బలహీన పడడం వలన దేవుడి జ్ఞానము తెలుసుకునే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు ఆయా కారణాల వల్ల కాలాన్ని వృధా చేయకుండా దీపం (శరీరంలో ఆత్మ చైతన్యం) ఉండగానే దేవుడి జ్ఞానం తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి సభ్యులు సతీష్ చారి, గోపికృష్ణ, వంశీకృష్ణ, తిరుపతి, రామస్వామి, రాహుల్, సిద్ధార్థ్, నక్షత్ర, కుమారస్వామి, రాంబాబు, నరేష్, నాగసాయి, శ్రీదేవి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, పద్మ, ప్రియాంక, దివ్య, అద్వితీయ, శకుంతల, కవిత, రాధిక దైవ జ్ఞానం ప్రచారంలో పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్ల ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం



జగిత్యాల ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ జిల్లా కార్యాలయంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం నిర్వహించారు.పలువురు స్నేహితులను సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా కిరీటధారణతో సన్మానించి,మెమోంటోలు,కానుకలు అందజేశారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ స్నేహానికి కుల మతాలు లేవని, స్నేహబంధం గొప్పదని,బాల్యం నుంచి వృద్దాప్యం వరకు కష్టసుఖాల్లో తోడుగా అందరిలో స్నేహభావం ఉంటుందన్నారు. మన కుటుంబం తాతలు, తాతమ్మలు, నానమ్మలు, అమ్మమ్మలు, తల్లిదండ్రులు, తోబుట్టువులను ఇస్తుందని, ఒక్క మిత్రులను ఎంపిక చేసుకునే అవకాశం మాత్రమే మనకు ఉంటుందన్నారు. వారు మంచి వారా? చెడ్డ వారా? అనే దానిపై మన ప్రవర్తన, పయనం ఆధారపడి ఉంటాయని, స్నేహం పవిత్రమైనదిగా ఉండాలని, అటువంటి స్నేహమే మన జీవితాంతం నిలుస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్. దేశాయ్, కౌన్సిలింగ్ అధికారి పి.సి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్ల జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్, నాయకులు సింగం గంగాధర్, దిండిగాల విఠల్, నారాయణ, దేవేందర్ రావు, బి. రాజేశ్వర్, సయ్యద్ యూసుఫ్, ఎం.డి. ఎక్బాల్, బెంజమిన్, కండ్లే గంగాధర్, కే. సత్యనారాయణ, పబ్బా శివానందం, రాజ్ మోహన్, జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటీజన్స్, పెన్షనర్ల, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాలు, తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్

సికింద్రాబాద్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను ప్రజలు సంతోషంగా, ఘనంగా జరుపుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బోనాల ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని వివిధ అభివృద్ధి పనులు చేపట్టేలా అధికారులను ఆదేశించాలని ఆదివారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వెస్ట్ మారేడ్ పల్లి లోని నివాసంలో పలువురు నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 11, 12 తేదీలలో బన్సీలాల్ పేట డివిజన్ లోని బోయిగూడ, భోలక్ పూర్, ఐడీహెచ్ కాలనీ, పద్మారావు నగర్ తదితర ప్రాంతాలలో బోనాల ఉత్సవాలు జరగనున్నాయని, ఆయా ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ లీకేజీ లేకుండా చర్యలు తీసుకోవాలని, వ్యర్థాల తొలగింపుకు, అవసరమైన చోట్ల స్ట్రీట్ లైట్ లను ఏర్పాటు చేసే విధంగా అధికారులను ఆదేశించాలని వారు ఎమ్మెల్యే ను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, శివ, నాగులపల్లి మల్లేష్, కళ్యాణ్, హరినాథ్ ఉన్నారు.

## చిగురుమామిడి గ్రామంలో మొట్టమొదటిసారిగా డాక్టరేట్ పట్టా పొందిన బొల్లి రమేష్



చిగురుమామిడి ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

చిగురుమామిడి గ్రామ వాస్తవ్యులు బొల్లి రమేష్ ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, పట్టుదలతో కృషి చేస్తూ, చిగురుమామిడి గ్రామంలోనే మొట్టమొదటి డాక్టరేట్ పట్టా జె.ఎస్. యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో డాటా మైనింగ్ పైన పి.హెచ్.డి. (2019-2024) సంవత్సరకాలంలో పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొంది, డాక్టర్ బొల్లి రమేష్ గా రూపాంతరం చెంది, ఎంతోమంది సామాన్య కుటుంబం విద్యార్థిని విద్యార్థులకు గొప్ప ఆదర్శవంతులుగా నిలవడం, చిగురుమామిడి గ్రామ ప్రజలందరికీ గర్వకారణంని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ గారు కొనియాడారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో డాక్టర్ బొల్లి రమేష్ కి పూలమాలవేసి, శాలువా తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొని సంతోషం వ్యక్తం పరచారు.




జగిత్యాల జిల్లా జర్నలిస్టులు తమ ఇళ్ల స్థలాల సాధన ఉద్యమ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట చేపట్టిన జర్నలిస్టుల నిరవధిక నిరసన దీక్ష. పాల్గొన్న జర్నలిస్టులు.



## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### సి.ఐ. రామచంద్ర రావు

**మహాదేవపూర్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు):**

మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో సి.ఐ. కె. రామచందర్ రావు విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ.... యువత ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దని అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఎవరైనా గుడుంబా గంజాయి, డ్రక్స్, గుట్కా వంటి మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దని చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు. గంజాయి గుడుంబా అమ్మిన సేవించిన చట్ట పరమైన చర్యలు ఉంటాయని అన్నారు. అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించ వద్దని అలాంటి వారు, తారస పడిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## మల్టిపుల్ అవార్డు విజేత జైన రమేష్




జనగామ ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

జనగామ జిల్లాలో చంపక్ హిల్స్ లో 365 రోజులు ఉచిత అల్పాహార వితరణ చేసినందుకు గాను లయన్ జైన రమేష్ మల్టిపుల్ స్థాయి అవార్డు ఆదివారం ప్రధానం చేశారు. లయన్స్ అంతర్జాతీయ సంస్థ జిల్లా 320 మల్టిపుల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కెవిఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డు విజేత అయిన జైన రమేష్ ని జనగామ జిల్లా 320 ఎఫ్. లయన్ పెద్దలు తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వరరావు, పూర్వ జిల్లా గవర్నర్ కాసం అంజయ్య, ముచ్చ రాజిరెడ్డి, కన్న పరశు రాములు, లయన్ పజ్జూరి గోపయ్య, లయన్ చిర్ర ఉపేందర్ రెడ్డి, రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, కె. రాజశేఖర్ రెడ్డి తదితరులు అభినందించారు.

# అమెరికాలో ఉన్నత చదువు కోసం 55 లక్షలు ఆర్థిక సాయం

### మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### స్వయంగా మామిడాలపల్లి ఇంటికి వెళ్లి అభినందించిన ప్రణవ్



జమ్మికుంట ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

పట్టుదల ఉంటే మనిషి ఏదైనా సాధిస్తాడని దానికి నిదర్శనం మామిడాలపల్లి గ్రామానికి చెందిన మూల పావణి అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అమెరికాలో ఉన్నత చదువు చదవడానికి విద్యార్థినికి 55 లక్షల ఆర్థిక సాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని పేద విద్యార్థుల పట్ల ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని వారు అన్నారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ లో చదివి అమెరికాలో సీటు పొందిన విద్యార్థినికి మామిడాలపల్లిలోని నివాసానికి వెళ్లి అభినందించారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తున్న సరస్వతీ పుత్రికకు అమెరికాలో ఉచితంగా మాస్టర్స్ చేసే అవకాశం వచ్చింది.ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ నుంచి అమెరికాలో ఉన్నత విద్య (మాస్టర్స్) అభ్యసించడానికి నలుగురు విద్యార్థులను ఫెలోషిప్తో ఎంపిక చేయగా, అందులో కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో బీఎస్సీ పూర్తి చేసిన వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన మూల పావని కూడా ఉన్నది.అమెరికాలోని అబరాన్ యూనివర్సిటీలో మాస్టర్స్ పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా రెండేళ్లకు ప్రభుత్వం 55.50 లక్షలు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు ప్రకటించిన విషయం విధితమే కాగా అమెరికాలో ఉన్నద విద్య పూర్తి చేసి తెలంగాణ రైతులకు తాను నేర్చుకున్న విద్యను ఇక్కడ రైతులకు ఉపయోగపడేలా కృషి చేయాలని కోరారు రాష్ట్రంలో నలుగురు విద్యార్థులు ఎంపికగా అందులో హుజురాబాద్ వాసి ఉండడం గర్వకారణమని వారు అన్నారు. ఈ సందర్భంగా పావని తల్లిదండ్రులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫ్రెండ్షిప్ డే రోజున 18 సం. తర్వాత "పూర్వ" మిత్రుల "అపూర్వ" కలయిక

భీమదేవరపల్లి ఆగస్ట్ 04 (ప్రజామంటలు):

స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కొత్తకొండ సిలోయం పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. వారంతా 2005-06 విద్యా సంవత్సరంలో టెన్త్ చదువుకున్న 18 సం.ల తర్వాత కలుసుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. వాట్సప్ వేదిక పుణ్యమా అని ఆ బాల్య స్నేహితులు ఒకటయ్యారు. ఒకరినొకరు చూసుకున్న సందర్భంలో, ఆనంద పారవశ్యంలో చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. తాము కలిసి చదువుకున్న తరగతి గదులు, చదువు చెప్పిన ఉపాధ్యాయులు, ఆడుకున్న ఆడ స్థలం తనవి తీరా చూసుకొని గత అనుభూతులను నెమరు వేసుకున్నారు. ఆనాటి అనుభవాలను స్నేహితులతో పంచుకొని అంతులేని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు అచ్చ అశోక్, కొండపర్తి వెంకటేశ్వర్లు, తిరుపతి, చారి, నర్సయ్య, కాదశి అశోక్, మొగిలి, నరేష్, పీఈటి రాజయ్య పూర్వ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 15 సందర్భంగా క్రికెట్ పోటీలు ప్రారంభం



జనగామ ఆగస్ట్ 04 (ప్రజామంటలు): వీవర్స్ కాలనీలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 సందర్భంగా క్రికెట్ పోటీలు మినీ స్టేడియం ధర్మకంచ లో ప్రారంభించారు. నాలుగు టీంలు పాల్గొంటున్నాయి. గెలుపొందిన టీం సభ్యులకు రూ 5,116 లు నగదు బహుమతి అందజేస్తారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పద్మశాలి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు 12 వార్డ్ కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు, పద్మశాలి ముఖ్య నాయకులు భేటీ వెంకటేశ్వర్లు, చిదురాల గణేష్, ఎలా హరినాథ్, రచ్చ శివ, కాముని వేణు, గుర్రం ఉపేందర్, బేతి సాకేత్ ,ఎనగందుల వెంకటేష్, గర్దాస్ శేఖర్, మంగళంపల్లి శ్రీకాంత్, వంగ శ్రీకాంత్, పాసికంటి వెంకటేష్, బిట్ల నాగరాజు, గుమ్మడవెల్లి చైతన్య, మహేశ్వరం వేణు పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో నాలుగు టీంలు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీ



ఎల్కతుర్తి ఆగస్ట్ 04 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ నుండి అంబేద్కర్ విజ్ఞాన స్థలం వరకు ప్రధాన వీధుల నుండి విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగినది. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో భారత దేశంలోని రాష్ట్రాలకు అనుకూలంగా వర్గీకరణ అమలు చేసుకోవాల్సిన న్యాయమైన డిమాండ్ లే అని తీర్పు ఇచ్చిన అత్యున్నత న్యాయస్థానానికి ఎమ్మార్పీఎస్ పరంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈరోజు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి సమావేశం నిర్వహించిన అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం టపాసులు పేర్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది జరిగినది ఈ సందర్భంగా సమావేశం నిర్వహించే ముందు మాదిగ దండోరా ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ కార్యక్రమం నిర్వహించారు. సభాధ్యక్షులు అంబాల రవీందర్ అధ్యక్షతన సమావేశ నిర్వహణ కార్యక్రమాలు చేపట్టిన అల్లకొండ రాజు సమక్షంలో బొంకూరి రవీందర్ సూచన మేరకు వక్తలు 30 ఏళ్ల అభిప్రాయాలను వివరిస్తూ కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం మారెపల్లి శ్రీనివాస్, ముద్దమల్ల లక్ష్మి, మాల సీనియర్ నాయకులు సాతూరి వెంకన్న, అంబాల రవీందర్, అల్లగొండ రాజు, బొంకూరి రవీందర్ మేకల రవీందర్, అంబాల సంపత్, అంబాల బాబు, బొంకూరి ఐలయ్య, బొల్లారపు అరుణ, అంబాల విజయ, అంబాల వీరమ్మ, అంబాల ప్రమీల, లోకిని స్వరూప, అంబాల స్వరూప, ఎర్ర ప్రకాష్, సాంబయ్య, మేకల చేరాలు, విహెచ్పిఎస్ మారుపాక రవీందర్, హాస్టల్ విద్యార్థులు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.

## శభాష్ బుగ్గారం పోలీస్ ..

### శ్రమదానంతో రోడ్డు గుంతలు పూడ్చిన బుగ్గారం పోలీస్

### పర్యవేక్షించిన ధర్మపురి సి.ఐ. ఎ. రామ్ నరసింహారెడ్డి



బుగ్గారం/ గొల్లపల్లి ఆగస్ట్ 04 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా బుగ్గారం ప్రధాన రోడ్డు గుంతలమయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారగా పోలీసులు శ్రమదానం చేసి ఆదివారం లోతైన గుంతలను పూడ్చి ఇబ్బందులు తొలగించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేరకు లోతైన గుంతలు, వర్షానికి నీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది. పరిస్థితులను గమనించిన బుగ్గారం ఎస్సై శ్రీదర్ రెడ్డి ట్రాక్టర్ లతో మొరం పోయించి స్వయంగా శ్రమదానం చేసి గుంతలు పూడ్చి చదును చేశారు. ఎస్సై మాడ శ్రీదర్ రెడ్డి తన ఉదార స్వభావంతో స్పందించి తన సొంత డబ్బులతో అప్పటికప్పుడు కంకర చిప్స్, డస్ట్ కూడా తెప్పించి వర్షాలకు, నీటి నిలువలకు ఎలాంటి తావు లేకుండా, రోడ్డు బాగుండేలా గుంతలు పూడ్చిన మొరంపై చిప్స్ – డస్ట్ కలిపి పోసి లేవలింగ్ చేయించారు. ధర్మపురి సి. ఐ. ఎ.రామ్ నరసింహారెడ్డి ప్రత్యక్షంగా ఈ శ్రమదానం లో పాల్గొని పర్యవేక్షించారు. పలు సూచనలు, సలహాలు అందజేశారు. పోలీసుల శ్రమ దానం – వారి సేవా భావం చూసి మండల వాసులు, వాహన దారులు, బాటసారులు పోలీసులను ఎంతగానో మెచ్చుకున్నారు. శబ్బాష్ పోలీస్ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాపురెడ్డి, బుగ్గారం హెడ్ కానిస్టేబుల్ పులి రవి కుమార్ గౌడ్, కానిస్టేబుల్ వి. వెంకటేష్ గౌడ్, చంద్ర శేఖర్, సాజిద్, స్వామి, మండల అభివృద్ధి కమిటి కన్వీనర్ అయిన విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఆకుల రాజన్న, గౌరీ శంకర్, గట్టు గంగారాం, రాజేశం, నర్సయ్య, మల్లయ్య, గంగాపూర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు అన్న గొల్లపల్లి మండలం చందోలి గ్రామానికి చెందిన కటారి సత్యనారాయణ రావు గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట మాజీ ఎంపిటిసి అశోక్, రమేష్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దత్తగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్, చింతల రమేష్ ఉన్నారు.



## స్నేహితుల దినోత్సవం రోజు స్నేహితుని మరణం

## మరణించిన స్నేహితునికి అండగా..

భీమదేవరపల్లి ఆగస్ట్ 04 (ప్రజామంటలు): వారంతా స్నేహితులు.. 32 సంవత్సరాల తర్వాత ఓ స్నేహితుడు నేలకొరిగాడు. స్నేహితుల దినోత్సవం రోజు స్నేహితుడికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు. తలా పిడికెడు ఒకరికొకరు చేతనైనంత ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కొప్పూరు గ్రామానికి చెందిన రేనికుంట్ల శ్రీనివాస్ 1991– 92 (టెన్త్ బ్యాచ్, గోపాల్ పూర్) ఇటీవల అకాల మరణం చెందాడు. అతని కుటుంబానికి తోటి స్నేహితులు రూ.లు 32,600 అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న మిత్రులు చిదురాల హరికృష్ణ, ఆరెపల్లి తిరుపతి, కంచర్ల బాబు, గూడెం రమేష్, చక్రధర్, కరంచంద్, వాసు, వెంకటేశ్వర్లు, వెంకటగిరి, కిషన్ రావు, ప్రభాకర్, రజనీకాంత్, స్వరూప, మాధవి, అపర్ణ, లక్ష్మి, రజిని శ్రీ, కండక్టర్ పద్మ , మహేందర్, సుదర్శన్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవం సందర్బంగా వృద్దులకు 30 వేల ఆర్థికసాయం



మల్లాపూర్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు): క్రీ. శే. మారంపెల్లి శ్రీనివాస్ తల్లిదండ్రులు మారంపెల్లి ఆశన్న–రాజులకి తమ పదవ తరగతి మిత్రులైన ఎస్ఎస్సి బ్యాచ్ జడ్పీహెచ్ఎస్ న్యూ ధామ్ రాజుపల్లి, స్నేహితుల దినోత్సవం సందర్భంగా వృద్దులైన వారి తల్లిదండ్రులకు 30 వేల రూపాయల ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని, స్నేహాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటిపెల్లి రాజేందర్ రెడ్డి, బద్దం హరిష్ రెడ్డి, బండి రాజు, పెండెం జగదీష్, పనాస స్వామి, నూతిపెల్లి భీమ్ రాజ్, కొత్తూరి సుధాకర్, నూతిపెల్లి కృష్ణవేణు, నూతిపెల్లి అజయ్, నూతిపెల్లి శంకర్, కొత్తూరి భూమయ్య, బండారి గంగాదర్, కొత్తూరి రాజం. తదితరులు పాల్గొన్నారు.

## ఈర రాజమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తంగళ్ళపల్లి రమేష్



ఎల్కతుర్తి ఆగస్ట్ 04 (ప్రజామంటలు): హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామంలో మరణించిన ఈరరాజమ్మకు శ్రద్ధాంజలి ఘటించి ఈరమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసిన నిరుపేద కుటుంబాల ఆపద్బాంధవుడు పోన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ.... చనిపోయిన ఈర రాజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుమారుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకుంటున్నట్లు తెలిపారు అలాగే ఈరరాజమ్మ భర్త ఆగు ఈర రాజ కొమురయ్యను కుమారులైన సంజీవ్ శ్రీనివాస్ లను పరామర్శించి అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాలని ఎల్లవేళలా పొన్నం యువసేన అండగా ఉంటుందని హామీ ఇచ్చినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర రమేష్ మాజీ అధ్యక్షులు ఇనుగాల సుధాకర్ ఇనుగాల శ్రీనివాస్ ఈర దయాకర్ సీనియర్ కాంగ్రెస్ పోలు అశోక్ గ్రామ ఉపాధ్యక్షులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎల్తూరి రత్నాకర్, కిసాన్ సెల్ చల్ల బుచ్చిరెడ్డి, రజక సంఘము ఉపాధ్యక్షులు ముప్పు రమేష్, మాజీ సర్పంచ్ మోడం రాజయ్య, మాజీ సర్పంచ్ మహేందర్, పోలు కుమారుస్వామి, బీసీ సెల్ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు ఈర భీమ్ రాజు, మరాఠి చందు, కొండ పలుకుల సారయ్య, కాంగ్రెస్ సీనియర్ ఈర నగేష్, కనకం మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ ఈర దయాకర్, సీనియర్ కాంగ్రెస్ భద్రరయ్య, ఈర కుమారుస్వామి, ఈర ఎల్లారాజు, ఈర ప్రభాకర్, మోడం కుమారగౌడ్, గడిపి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బదిలీ పై వెళ్లిన వారికి సన్మానం

మల్లాపూర్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు): చిట్టాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా 5 సంవత్సరాలు సేవలందించి వర్షకొండ గ్రామానికి బదిలీ పై వెళ్లిన దౌడ ప్రవీణ్ ని, మరియు చిట్టాపూర్ గ్రామానికి కార్యదర్శి గా వచ్చిన రుత్త అశోక్ ని చిట్టాపూర్ బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ ఉప సర్పంచ్, అబ్బారి నవీన్ గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జి దండుగుల అంజిరాజ్, బూత్ అధ్యక్షులు గుజ్జేరి విజయ్, కుంట జీవన్ రెడ్డి, కొండ గణేష్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సీమల ప్రశాంత్, మైస రాజ్ కుమార్, గడప శశి, బోల్లం శ్రీకాంత్, కారోబర్ సత్యనారాయణ, రాజేందర్ పాల్గొన్నారు.





## ఘనంగా రేణుక ఎల్లమ్మ ఫలహారబండి వేడుకలు

సికింద్రాబాద్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు): పద్మారావునగర్ లోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆషాడ బోనాల జాతర నేపద్యంలో ఆదివారం పలహారబండి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించిన భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. లష్కర్ జిల్లా సాధన సమితి అద్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాలతో పలహార బండి ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. రాజమండ్రి కళాకారుల వేషాదారణలు, విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. భాజభజంత్రీలతో పోతరాజుల నృత్యాలతో పలహారబండి ఊరేగింపు పద్మారావునగర్ కాలనీలోని వీదుల గుండా కొనసాగింది. ఆలయ వ్యవస్థాపకులు ఎం.సాయిరామ్ చారి, ఎం.హరిచారి, నాయకులు శైలేందర్,శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ యాదవ్, అశోక్, కృష్ణ ముదిరాజ్, ఎం.శ్రీకాంత్, సాయి రోహిత్ పాల్గొన్నారు.

## అఖిల బ్రాహ్మణ సేవా సంఘం

## జిల్లా ఎన్నికల సన్నాహక సమావేశం



రాయికల్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు): మండల కేంద్రంలోని త్రికుటాలయం ఆవరణలో మునుగోటి రమేష్ శర్మ అధ్యక్షతన జిల్లా బ్రాహ్మణ సంఘం నిర్వహణ కోసం సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. సంఘం ఏర్పాటు బ్రాహ్మణ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల గురించి లోతుగా చర్చించారు బ్రాహ్మణ ఐక్యత కోసం నిర్వహించనున్న జిల్లా సంఘం ఎన్నికలలో విజయవంతం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మెట్పల్లి మల్లాపూర్ జగిత్యాల మేడిపల్లి కోరుట్ల తదితర మండలాల ప్రతినిధులు రొట్టె రమేష్, నారంభట్ల హరిప్రసాద్, విధమౌళి శర్మ, అన్నారంభట్ల శ్రీనివాస్, వి. రమణారావు, మోతే ఉమాకాంత్ శర్మ, మేడిపల్లి మారుతి శర్మ ,చెరుకు మహేశ్వర శర్మ, రవీందర్ శర్మ, నమిలకొండ సాకేత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీల కడుపు కొడుతున్న కాంగ్రెస్



మల్లాపూర్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు): గత మూడు నెలలుగా ఈజీఎస్ నిధులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు కేంద్రం విడుదల చేసిన నిధులు మళ్లించి కూలీల కడుపు కొడుతున్నారని మండల బిఆర్ఎస్ నాయకులు మొగిలిపేట మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు ఆరోపించారు.మల్లాపూర్ మండల కేంద్రంలో పలువురు ఉపాధిహామీ కూలీలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక పాలనపై తీవ్రంగా మండిపడ్డారు. పేదల కడుపులు కొట్టి పెద్దొళ్లకు కట్టబెట్టే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కేంద్రం విడుదల చేసిన ఈజీఎస్ నిధులు 800 కోట్లు ఎటు మళ్లించారో ప్రజలకు తెలపాలన్నారు. పేదల కళ్ళల్లో మట్టి కొట్టి ఉన్న వాళ్లకు కట్టబెట్టే విధానం సరికాదన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే ఈజీఎస్ నిధులు విడుదల చేయకుంటే ఉపాధి హామీ కూలీలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆయనతోపాటు మెండే కాషాన్న ఎర్రంశెట్టి గంగారెడ్డి భూక్య పాండు నాయక్ లు ఉన్నారు.

## శ్రీసాయి వ్యాధి నివారణ ఆశ్రమ్ లో సాయి సత్సంగ్

సికింద్రాబాద్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు): పద్మారావునగర్ లోని శ్రీసాయి వ్యాధి నివారణ ఆశ్రమ్ లో సద్గురు శ్రీసాయి కుమార్ బాబా ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు సాయి సత్సంగ్ నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీసాయి లీలలు, మహిమ, తదితర అంశాలపై సద్గురు శ్రీసాయి కుమార్ బాబా భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. భక్తులకు పుణ్యజలంతో ఆశీర్వదించారు. కార్యక్రమంలో వందలాది భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

